# బీసీ బిడ్డగా ఎదుగుతున్న నాపై కుట్ర



కల్వచర్ల ప్రచారంలో మాట్లాడుతున్న మధూకర్

- కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదు..
- నన్ను గెలిపిస్తే 5వేల ఇండ్లు తీసుకొస్తా
- బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

రామగిరి, నవంబర్ 25 : మంథని నియోజక వర్గంలో ఇంకొక వ్యక్తి ఎవరు ఎదగవద్దా ? ఎవరైనా ఎదిగితే చంపేస్తారా ? బీసీ బిడ్డనైన తనపై కుట్ర పన్ను తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శని వారం ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలి కారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి ఆశీస్సులతో ఈ స్థాయికి ఎదిగి మీ ఇంటి కొడు కుగా సేవ చేస్తుంటే అబద్ధాలు, అసత్య ప్రచారాలతో దూరం చేయాలని చూస్తున్నారన్నారు. 15 ఏండ్లుగా తనపై తప్పుడు ఆరోపణల్లో ఒక్కటి కూడా నిరూపణ కాలే దన్నారు. గత ఎన్నికల్లో తనను గెలిపించకపోయినా ఈ మట్టి బిడ్డగా మీ మధ్యనే ఉంటూ మీకే కష్టం రాకుండా చూసుకున్నానని అన్నారు. ఎక్కడ గొడవ జరిగినా తననే టార్గెట్ చేస్తున్నారని తన మీదనే కేసులు పెట్టిస్తున్నాడ న్నారు. మహాముత్తారం మండలం మీనాజిపేటలో జరిగిన ఘటనే అందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌లో ప్రజా సేవ చేసే వ్యక్తిని ఒక్కరిని చూపించమని ప్రశ్నించారు. 45 యేళ్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ అభ్యర్థి ఏనాడైనా ఒక్క పేద వాడికి ఇంత గంజి పోసిన చరిత్ర ఉందా ? అని ప్రశ్నిం చారు. తాను ఏనాడూ ఓట్లతో సంబంధం లేకుండా ప్రజా సేవ చేస్తున్నానని, గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజలే కుటుంబ సభ్యులుగా భావించి తనవంతు సాయం చేశాన న్నారు. బీసీ బిడ్డగా ఎదిగిన తనను ఖతం చేస్తే ఇక మంథ నిలో వాళ్ల అరాచకాలకు తిరుగు ఉండదని కుట్ర చేస్తున్నా రన్నారు. 45 యేళ్ల చరిత్రలో ఓ ఆడబిడ్డ పెండ్లికి పుస్తె మట్టెలు, పేద విద్యార్థి చదువుకు సాయం చేసిండా ? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకూ చేరాలంటే ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని మళ్లీ అధికా రంలోకి రాగానే వాటితో పాటు కేసీఆర్ బీమా, సౌభాగ్య లక్ష్మి వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి రూ.3లక్షలతో పాటు తాను కొంత సాయం అందించి ఇల్లు నిర్మించి ఇస్తా నని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే రమణన్నకే మా మద్దతు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గౌడ సంఘాల నాయకులు


- గౌడ కులస్తులమంతా బీఆర్ఎస్ వైపే..
- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం
- రూ.2 లక్షల ప్రమాద బీమాను రూ. 5 లక్షలు చేసింది బీఆర్ఎస్సే
- ప్రెస్ మీట్‌లో గౌడ సంఘాల నాయకులు

కృష్ణకాలనీ, నవంబర్ 25 : భూపాలపల్లి నియోజకవర్గం లోని గౌడ కులస్తులమంతా బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంక టరమణారెడ్డిని గెలిపించుకుంటామని గౌడ సంఘాల జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజూ గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బుర్ర రమేశ్ గౌడ్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసినా విలేకరుల సమావేశంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ గౌడ్‌లతో కలిసి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలోనే గౌడ కులస్తులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందారని తాము బీఆర్ఎస్‌కే మద్దతు ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఆదుకోని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. గౌడన్నల ఆర్థికాభివృద్ధి కోసం వైన్స్ షాపుల్లో శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఊస రవెల్లిలాంటి ప్రతిపక్ష నాయకులను నమ్మవద్దని, గౌడ కుల స్తులను ఓటడిగే హక్కు కాంగ్రెస్, బీజేపీ నాయకులకు లేద న్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీలకు సరైనా బుద్ధి చెప్తామ న్నారు. గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేశాడన్నారు. జిల్లా నలుమూలల నుంచి జిల్లా కేంద్రా నికి వచ్చే గౌడ కులస్తులు సమావేశాలు, శుభ కార్యాలు చేసుకోవడానికి జిల్లా కేంద్రంలో గౌడ కుల సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి 30 గుంటల విలువైనా భూమి ఇవ్వడంతో పాటు భవన నిర్మాణానికి రూ. కోటి నిధులు కేటాయించారన్నారు. అలాగే తమ సొంత నిధు లతో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశాడన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 35 వేల గౌడ కులస్తుల ఓట్లు ఉన్నాయన్నారు. గండ్ర వెంకట రమణారెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అనంతరం కేటీకే-5ఇం క్లైన్ కమాన్ వద్ద ఉన్న సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళుర్పించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి అశోక్, కన్వీనర్ పులి వేణుగో పాల్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీహరి గౌడ్, గౌడ సంఘాల జేఏసీ నాయకులు మాటూరి రవీందర్, గణపతి, బుర్ర సదానందం, బుర్ర కుమారస్వామి, బుర్ర శ్రీధర్, కోల రాయమల్లు, నాగపూరి సమ్మయ్య, వేముల మహేందర్, పేరుమాండ్ల చంద్రమౌళి, బుర్ర రాజు, మనోజ్, అశోక్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా గులాబీ శ్రేణుల ప్రచారం



మహదేవపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కాటారం : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- మ్యానిఫెస్టో, అభివృద్ధిని వివరిస్తూ..
- కారు గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి
- పుట్ట మధును గెలిపించాలని వినతి

మహదేవపూర్, నవంబర్ 25 : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వాడవాడలా బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం కొనసాగుతుంది. శని వారం ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మ్యానిఫెస్టో, అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పకలరిస్తూ కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ మమతా మనోహర్, సర్పంచ్‌లు శ్రీపతిబాపు, నాయకులు అన్కారీ ప్రకా శ్, పోత వెంటకస్వామి, అన్కారీ ప్రభాకర్, శ్రీహరి, తడకల రమేశ్, చిటికేసి శ్రీనివాస్, గీత, ఓ స్వప్న, కే దేవేందర్, సాజిద్ అలీ, జుబేర్, ముఫాసిర్, ఫర్వేజ్, సలీంఖాన్, హఫీజ్, ఖమర్, జావేద్, అలీం, కే రాకేశ్, తోట మనోజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాటారంలో..**

కాటారం : మండల కేంద్రంతో పాటు గంగారం, ధన్వాడ, చిదినెపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. మండల అధ్యక్షుడు తోట జనార్దన్ ఆధ్వర్యంలో గడప గడ పకు వెళ్లి పార్టీ మ్యానిఫెస్టో గురించి వివరించారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, సంతోషం శ్రీనివాస్‌రెడ్డి, సౌజన్య, తోట రాంచందర్, చిట్యాల సమ్మయ్య, తైనేని సతీష్, కే రాజబాబు, నాయకులు దుర్గం తిరుపతి, బొడ్డు రాజబాపు, శ్రీలక్ష్మి చౌదరి, బొల్లం రజిని, కొమురయ్య, కుమార్ పాల్గొన్నారు.



పాత మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న తెల్లం వెంకట్రావు

## కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు అడిగే అర్హత లేదు

- డాక్టర్‌గా పేదలకు సేవ చేస్తున్నా
- ఒక్కసారి అవకాశమివ్వండి
- బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు

భద్రాచలం, నవంబర్ 25 : కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు అడిగే అర్హత లేదని బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అన్నారు. వెంక ట్రావు ప్రచారంలో దూకుడు పెంచారు. శుక్రవారం భద్రాచలంలో భారీ ర్యాలీ తీసి రోడ్ షో నిర్వహించారు. అనంతరం గోదావరి తీరం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించేది బీఆ ర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా మన వద్ద అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని తెలి పారు. తాను డాక్టర్‌గా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించానన్నారు. సీఎం కేసీఆర్ సార్ ఆశీస్సులతో పోటీ చేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వా లని కోరారు. భారీ మెజార్టీతో గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా నన్నారు. భద్రాచలంలో రామాలయం అభివృద్ధి, కరకట్ట నిర్మాణానికి బీఆ ర్ఎస్ ప్రభుత్వం కట్టుబడే ఉందన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్ని కల్లో భద్రాచలం నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలి పించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు గంటలు కరెంట్ ఇచ్చిన విషయం ప్రజలు మరిచిపోలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం 24గంటలు రైతులకు ఉచిత కరెంట్ ఇస్తుందన్నారు. మూడు గంటల కరెంట్ కావాలా? 24గంటలు కరెంట్ కావాలా? అని ప్రజలను ప్రశ్నించారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మండల అధ్యక్ష, కార్యదర్శులు అరి కెల్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, తాండ్ర రమణారావు, తాండ్ర నరసింహారావు, రేపాక పూర్ణ, లకావత్ వెంకటేశ్వర్లు, రత్నం రమాకాంత్, నర్రా రాము, డీ రాంబాబు, మామిడి పుల్లారావు, దుద్దుకూరి సాయిబాబా, ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఎన్నికల పరిశీలకులు అజయ్ నాయక్, దీపక్ మిశ్రా

ములుగు టౌన్, నవంబర్ 25 : ఎన్నికల కమిషన్ నిబంధనలు కచ్చి తంగా పాటించాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ నాయక్, దీపక్ మిశ్రా అన్నారు. శని వారం జిల్లా కేంద్రంలో వారికి పోలీస్ కలెక్టర్ ఇలా త్రిపాఠి స్వాగతం పలి కారు. అనంతరం కలెక్టర్ చాంబర్‌లో వారు కలెక్టర్, ఎస్పీ గౌష్ ఆలం, రిటర్నింగ్ అధికారి అంకిత్‌లతో కలిసి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధి కారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడా నికి అమలు చేస్తున్న ప్రణాళిక గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసి అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్‌లో ఎన్నికలకు సంబం ధించిన 457 ఫిర్యాదుల పరిష్కారం, సీ విజిల్‌లో వచ్చిన 87 ఫిర్యాదుల చర్యలు, సువిధ ద్వారా 442 అనుమతులు పలు అంశాలపై కలెక్టర్ వివ రించారు. ఎస్పీ గౌస్ ఆలం శాంతి భద్రతలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి వివరించారు. జిల్లాలోని ములుగు నియోజకవర్గంలో 98 క్రిటి కల్ పోలింగ్ స్టేషన్లు, 37 పోలింగ్ లొకేషన్లు ఉన్నాయని, అధిక బలగా లతో ఆయా ప్రాంతాల్లో పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు జిల్లాకు ఎన్నికల పరిశీలకులు సవిన్ బన్సల్, ఎన్నికల పోలీస్ పర్యవేక్షకుడు అంజన్ చక్రబోర్తి, ఎన్నికల వ్యయ పరిశీల కులు వాగీశ్ కుమార్ సింగ్‌లతో సమావేశమై జిల్లాల్లో ఎన్ని కల నిర్వహణపై చర్చించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీ వేణు గోపాల్, ఆర్డీవో సత్య పాల్ రెడ్డి, జిల్లాల ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో ఎన్నికల పరిశీలకులు, అధికారులు